# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**విజయవాడ,**

**తేది : 06 ఆగష్టు, 2018.**

# అరెస్టులకు ఖండన

భోగాపురం ఎయిర్‌పోర్టు టెండర్లను ప్రభుత్వ రంగ సంస్థ ఏఏఐకి ఇవ్వాలని ఆందోళన చేస్తున్న సిపియం నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)ను కాదని ప్రయివేటు సంస్థ జిఎంఆర్‌కు కట్టబెట్టే చర్యలను సిపియం వ్యతిరేకిస్తున్నది. జిఎంఆర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి 21.6% రెవెన్యూ ఇస్తానని ప్రతిపాదించగా ఏఏఐ 30.2% రెవెన్యూ వాటా ఇస్తానని టెండర్లు దాఖలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఉద్ధేశపూర్వకంగా జిఎంఆర్‌కు అనుకూలంగా టెండర్లను రద్దుచేసింది. ఏపి విమానాశ్రయాల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఫార్సులను సైతం కాదని జిఎంఆర్‌కు నిర్మాణ పనులు కట్టబెట్టడం సరైనది కాదు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఈ రోజు విశాఖపట్నంలో ఆందోళన చేస్తున్న సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సిహెచ్. నర్సింగరావు, విశాఖ నగర కార్యదర్శి బి.గంగారావు, నాయకులు కుమార్, యం.సుబ్బారావు, బి.మణిలతోపాటు 20 మందిని అరెస్టు చేశారు. వీరిని వెంటనే విడుదల చేయాలని, భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులను ఏఏఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాము.

మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు తలపెట్టిన ధర్నాను విచ్ఛిన్నం చేయడానికి చేసిన నిర్బంధ చర్యలను సిపియం ఖండిస్తున్నది. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటువారికి అప్పగించొద్దని, మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.5,000లు కనీస వేతనం చెల్లించాలని, వంటశాలలు నిర్మించాలని, ప్రభుత్వం బకాయిలు పెట్టిన బిల్లులను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కార్మికులు ఛలో విజయవాడ కార్యక్రమం తలపెట్టారు. ఈ ఆందోళనను విచ్ఛిన్నం చేయడానికి జిల్లాల్లో మహిళలను పెద్ద సంఖ్యలో అరెస్టులు చేశారు. విజయవాడ చేరుకున్నవారిని సైతం రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేశారు. ఈ క్రమంలో నాగమణి (చిత్తూరు), నాగరాణి (అనంతపురం) అనే ఇద్దరు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కాళ్ళు ఫ్రాక్చర్ అయ్యాయి. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.ఏ.గఫూర్, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఏ.పి.మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.స్వరూపరాణి, కార్యదర్శి డి.రమాదేవి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, కృష్ణా (తూర్పు, పశ్చిమ) జిల్లా కార్యదర్శులు ఎన్‌సిహెచ్. శ్రీనివాస్, వై.నర్సింహారావులతో పాటు 500 మందిని అరెస్టు చేశారు. వీరందరినీ వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి